# జ్వరం

వి. ఆర్. శశిధరుడు

రంజీవికి మూర్రోజులనుండీ జ్వరం. మూసిన కన్ను తెరవకుండా పడి న్నాడు డాక్టర్ వస్తూ, వెళ్తూనే న్నాడు. ఇంజక్షన్ బాటల్సనూ, ప్సూల్సనూ, టాబ్లెట్సనూ కొని దిలో పడేశాను

చిరంజీవీ, నేనూ ఒకే ఆఫీసులో పన్చేస్తున్నాము. పెళ్ళి పెటాకులూ అవక పోవటంవల్ల ఒకేగదిని షేర్‌చేసుకొని వుంటున్నాము. మా మనస్తత్వాలూ, నడవడికా వేరైనా-ఒకేగదిలో వుంటు న్నాము. అదే మాకు అర్థంకాని పజిల్!

ఉద్యోగంలోని ప్రమోషన్‌కోసం, పగలూ, రాత్రుళ్లూ డిపార్ట్‌మెంట్ పుస్తకాన్ని నేను ముందేసుకుని కూర్చుంటే, వాడువున్న ఉద్యోగాన్నే ఊడగొట్టుకునేలా-అర్ధరాత్రి దాటింతర్వాత గదికిచేరి, ఆలస్యంగా నిద్రలేచి, ఆలస్యంగా ఆఫీసుకు వచ్చేవాడు

వాడు వెలగబెట్టే ఘనకార్యాలు చాలా వున్నాయి

"రమ్మీ" అంటే పడిచస్తాడు. "టెన్ ట్వంటీస్ జాక్‌పాట్" అంటే మరీను! మూర్రోజులకోసారి ఫుల్‌గా తాగి గదికి చేరతాడు. ఆరోజు, "డీల్‌షో" ఎలా మిస్సయ్యిందీ? నాలుగో రౌండ్‌లో జాక్‌పాట్ ఎలా "షో" చేసిందీ, ఆఖరుకు మూడొందల "గైన్"లో ఎలా లేచిందీ కళ్ళకు కనిపించేలా చెప్తాడు. డబ్బుగానీ కావాలంటే షర్ట్ పాకెట్‌లోంచి తీసుకోమని మరీ మరీ చెప్తాడు. డబ్బు లావాదేవీలు మామధ్య లేవు. అందువల్లనేమో, స్నేహం చెడకుండా మిగిలిపోతూవుంది.

వారం రోజుల్లో, ఏరోజునా రాత్రి పన్నెండు గంటలలోపు వాడు గదికిచేరిన సంఘటన నాకు గుర్తులేదు. ఇంటికి వెళ్తున్నట్లు శెలవుతీసుకొని, వూర్లోనేవుండి క్లబ్బులవెంట తెగతిరిగేవాడు.

—బైట వర్షం దంచేస్తోంది. డాక్టర్ వస్తాడో, లేదో తెలీకుండావుంది. పుస్తకాన్ని చదువుతూ కూర్చొనున్నాను.

చిరంజీవి పిల్చాడు జర్వం చూశాను. నూటరెండుంది. కేప్సల్‌నూ, నీళ్ళ గ్లాసునూ చేతికిచ్చాను. విండోకర్టెన్ తొలగించి రోడ్డువంక చూశాను. డాక్టర్ జాడ కనపడకుండా వుంది. చిరంజీవి మళ్ళీ నిద్రలోకి జారిపోయాడు.

*   *   *

డాక్టర్‌వచ్చి, ఇంజక్షన్ ఇచ్చివెళ్లాడు. రెండు రోజులలో తగ్గిపోతుందని చెప్పాడు. తర్వాత రెస్ట్ తీసుకోవటం ఎంతయినా అవసరం అన్నాడు. చిరంజీవి అంతా విన్నాడు.

"జ్వరం తగ్గి, నేను బ్రతుకుతానంటావా?"

అదిరిపడ్డాను. వాడికా అనుమానం

సుభాషితాలు

ఆడవాళ్ళ అస్త్రాలలో తిట్టడంకంటే పెద్ద బ్రహ్మాస్త్రము ఇతరుల మాటలు వినటం.

—శరత్ బా




ఎందుకొచ్చిందో అర్థంకాకుండా వుంది. మామూలు జ్వరం అని డాక్టర్ చెప్పి మరీ వెళ్ళాడు. వాడు విన్నాడు కూడా!

"రాత్రి నాకో కలవచ్చింది నేను చచ్చిపోయాను. బరియల్ గ్రౌండ్ లో ఏడుస్తూ నుంచొనున్నావు నువ్వు. కార్డ్స్ ఫ్రండ్స్ ఒక్కడూ రాలేదు బరియల్ గ్రౌండ్ కు రావటం కూడా టైం వేస్టేమో "

అతి కష్టంమీద నవ్వును ఆపుకోగలిగాను. ఫూల్ లా మాట్లాడుతున్నాడు. నేను నవ్వితే. అపెండవుతాడు.

"నేను చావకుండా బ్రతికితే "

వాడి కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి. దుఃఖాన్ని అతి కష్టంమీద అపుకున్నాడు.

"పేకాటా, తాగుడూ నన్ను తినేశాయి. జ్వరాన్ని చేతుల్తో ఆహ్వానించి నామీదకు కొని తెచ్చుకున్నాను." అన్నాడు.

చూస్తున్నాను వాడివంక.

"భవిష్యత్తులో బాగుపడాలన్నది యీ క్షణంలో నాలో కలిగింది. గుడ్ బై టూ లిక్కర్స్. కార్డ్స్ "

వాడి భుజంమీద చెయ్యేసి, కళ్ళల్లోకి చూచి నవ్వేను. కళ్ళు మూసుకున్నాడు.

* * *

జ్వరం తగ్గి నాలుగురోజులయింది. పథ్యం తీసుకున్నాడు. నాతోపాటే ఆఫీసుకు వస్తూ, సాయంత్రం గదికి చేరుతున్నాడు వాడిలో మార్పును చూచి సంతోషించాను కానీ, నా సంతోషం చెదిరిపోవటానికి ఆట్టే కాలం పట్టలేదు

—సాయంత్రం ఆఫీసయిం తర్వాత పనుందంటూ వెళ్ళిపోయాడు నిద్రచెదిరి రేడియండైల్ రిస్ట్‌వాచ్ వంక చూశాను చిన్నముల్లు రెండుమీదా, పెద్దముల్లు పన్నెండుమీద వున్నాయి.

వాడు ఇంకా గదికి చేరలేదు!